# 73,74వ రాజ్యాంగ సవరణలు

1. భారత దేశంలో స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించిన సవరణలు? **జ: 73,74**

2. మన రాష్ట్రంలో నూతన పంచాయతీ రాజ్ చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

**జ:1994**

3. అధికరణం-243 ప్రకారం ఎన్ని అంచెల పంచాయతీలు పేర్కొన్నారు?

**జ:మూడు (జిల్లా, పంచాయతీ సమితి/మండలం, గ్రామం)**

4. పంచాయతీ రాజ్ చట్టం ద్వారా దేనికి అత్యంత ప్రాధాన్యం కల్పించారు?

**జ:గ్రామ సభ**

5. గ్రామ సభ గురించి తెలిపే అధికరణం?

**జ:అధికరణం-243 (ఏ)**

6. గ్రామ సభలో సభ్యులుగా ఎవరుంటారు?

**జ:గ్రామ ఓటర్లు, వయోజనులు**

7. గ్రామ సభ ఎంతకాలానికి ఒక సారి సమావేశం కావాలి?

**జ:నాలుగు నెలలకు ఒక సారి, ఏడాదికి మూడు సార్లు**

8. ఏదైనా గ్రామాన్ని గ్రామ పంచాయతీగా గుర్తించాలంటే కనీస జనాభా ఎంతుండాలి? **జ: 5 00**

9. మన రాష్ట్రంలో గ్రామ పంచాయతీల సంఖ్య? **జ: సుమారుగా 21,900**

10. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న మండల పరిషత్‌ల సంఖ్య? **జ: 1097**

11. మన రాష్ట్రంలో మండల వ్యవస్థను ఎప్పుడు ప్రవేశపెట్టారు? **జ: 1986**

12. మన రాష్ట్రంలో జిల్లా పరిషత్‌ల సంఖ్య?

**జ:22 (హైదరాబాద్‌కు జిల్లా పరిషత్ లేదు)**

13. నోటిఫైడ్ పంచాయతీలుగా వేటిని పేర్కొంటారు?

**జ:వార్షిక ఆదాయం ₹60 వేలకు పైగా ఉన్న వాటిని**

14. జిల్లా పరిషత్‌లో ప్రముఖ పాత్ర పోషించేవి? **జ: స్థాయీ సంఘాలు**

15. ప్రతి జిల్లా పరిషత్‌లో ఎన్ని స్థాయీ సంఘాలుంటాయి? **జ: ఏడు**

16. జిల్లా కలెక్టరు జిల్లా పరిషత్‌లో ఏ రకమైన సభ్యుడు?

**జ:పదవీరీత్యా సభ్యుడు (ఎక్స్ అఫీషియో మెంబర్)**

17. జిల్లా పరిషత్‌లో శాశ్వత ఆహ్వానిత సభ్యులుగా ఎవరు పాల్గొంటారు?

**జ:జిల్లా గ్రంథాలయ, సహకార బ్యాంకు, డెయిరీ, మార్కెట్ కమిటీ చైర్మన్లు**

18. పంచాయతీల్లో రిజర్వేషన్ల గురించి తెలిపే అధికరణం? **జ: అధికరణం–243(డి)**

19. అధికరణం–243(డి)ని సవరించి మహిళా రిజర్వేషన్లను 33.3 శాతం నుంచి 50 శాతానికి పెంచడానికి ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణ? **జ: 110**

20. అధికరణం 243(ఎఫ్) ప్రకారం పంచాయతీల్లో పోటీ చేసే అభ్యర్థుల అనర్హతలు, అర్హతలు ఎవరు నిర్ణయిస్తారు?

**జ:ప్రత్యేక చట్టం ద్వారా రాష్ట్ర శాసన సభ**

21. అధికరణం 243(జి) ప్రకారం పంచాయతీలకు ఎన్ని అంశాలపై అధికారం కల్పించారు. అవి ఏవి?

**జ:మొత్తం 29 అంశాలు. అవి...** వ్యవసాయం, వ్యవసాయ విస్తరణ; భూమి అభివృద్ధి, భూసార పరిరక్షణ; చిన్న తరహా నీటి పారుదల, నీటి వనరుల విస్తరణ; పశు సంవర్థన, పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ; మత్స్య పరిశ్రమ; సామాజిక అడవుల పెంపకం; చిన్న తరహా పరిశ్రమలు; స్వల్ప అటవీ ఉత్పత్తులు; భారీ గ్రామీణ కుటీర పరిశ్రమలు; మంచినీరు; ఇంధనం, పశుగ్రాసం; గ్రామీణ గృహ నిర్మాణం; రహదారులు, కల్వర్టులు, వంతెనలు; గ్రామీణ విద్యుదీకరణ, పంపిణీ; సంప్రదాయేతర శక్తి వనరులు; పేదరిక నిర్మూలన పథకాలు; విద్య; సాంకేతిక శిక్షణ, వృత్తి విద్య; వయోజన విద్య; గ్రంథాలయాలు; సాంస్కృతిక కార్యక్రమాలు; మార్కెట్ ధరలు; పారిశుధ్యం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు; కుటుంబ నియంత్రణ; స్త్రీ, శిశు సంక్షేమం; సాంఘిక, వికలాంగుల సంక్షేమం; ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమం; ప్రజా పంపిణీ వ్యవస్థ; సమాజ ఆస్తుల నిర్వహణ

22. అధికరణం 243(ఐ) ప్రకారం రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఎవరు ఏర్పాటు చేయాలి?

**జ:గవర్నర్**

23. మన రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

**జ:1994లో**

24. మన రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం చైర్మన్?

**జ:లక్ష్మణ రావు**

25. ఆర్థిక సంఘం ప్రధాన విధి?

**జ:స్థానిక ప్రభుత్వాలకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య నిధుల పంపిణీ**

26. స్థానిక ప్రభుత్వాల ఆడిటింగ్ గురించి తెలిపే అధికరణం? **జ: 243(జె)**

27. అధికరణం 243(కె) ప్రకారం.. స్థానిక ప్రభుత్వాలకు సక్రమంగా, సకాలంలో ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఎవరు ఏర్పాటు చేయాలి?

**జ:గవర్నర్**

28. మన రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు? **జ: 1994లో**

29. మన రాష్ట్ర ఎన్నికల సంఘం మొదటి కమిషనర్?

**జ:కాశీ పాండ్యన్ (ప్రస్తుతం రమాకాంత్ రెడ్డి)**

30. రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను నియమించేది గవర్నర్. ఐతే తొలగించేది?

**జ:రాష్ట్రపతి**

31. అధికరణం 243(ఎం) ప్రకారం పంచాయతీ వ్యవస్థ నుంచి వేటికి మినహాయింపు ఇచ్చారు?

**జ:అధికరణం 244(ఐ)లో పేర్కొన్న షెడ్యూల్డ్, ఆదివాసీ ప్రాంతాలు. ఈ ప్రాంతాలకు అటానమస్ కౌన్సిళ్లు ఉన్నాయి. వీటిని రాష్ట్రపతి పాలిస్తారు.**

32. 74వ సవరణ ద్వారా ఆమోదించిన నగర పాలక చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది? **జ: 1 –6–1993**

33. నగర పాలక చట్టాన్ని ఏ షెడ్యూల్‌లో చేర్చారు? **జ: 12వ షెడ్యూల్**

34. అధికరణం 243(పి) ప్రకారం ఎన్ని రకాల పట్టణ ప్రభుత్వాలను నిర్వచించారు?

**జ:నాలుగు అవి.. నగర పంచాయతీ, పురపాలక సంస్థ, నగర పాలక సంస్థ, మెట్రో పాలిటన్ సిటీ**

35. మెట్రోపాలిటన్ సిటీ అంటే?

**జ:10 లక్షల జనాభా దాటిన నగరం (దీన్ని గవర్నర్ ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా గుర్తిస్తారు)**

36. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉన్న నగర పాలక సంస్థలు ఎన్ని? అవి ఏవి?

**జ:15. అవి... హైదరాబాద్, వరంగల్, నిజా మాబాద్, కరీంనగర్, కర్నూల్, కడప, అనంతపురం, తిరుపతి, నెల్లూరు, గుంటూరు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం**

37. మన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వేటిని నగర పాలక సంస్థలుగా గుర్తించింది?

**జ:ఖమ్మం, చిత్తూరు, ఒంగోలు**

38. నగర ప్రథమ పౌరుడు? **జ: మేయర్**

39. అధికరణం 243(ఎస్) ప్రకారం ఏర్పాటు చేయబోయే వార్డు కమిటీల లక్ష్యం?

**జ:ఆ వార్డు/ డివిజన్ పౌరుల సహకారం, సమన్వయంతో సమస్యల పరిష్కారం, పౌరులను భాగస్వాములుగా చేయడం**

40. మున్సిపాల్టీల్లో రిజర్వేషన్ల గురించి తెలిపే నిబంధన? **జ: 243 (T)**

41. స్థానిక ప్రభుత్వాల్లో పోటీ చేసేందుకు కనీస వయసు? **జ: 21 ఏళ్లు**

42. అధికరణం 243 (W) ప్రకారం మున్సిపాల్టీలకు ఎన్ని అంశాలపై ఆధారం కల్పించారు. అవి ఏవి?

**జ:18 అంశాలు. అవి..** నగర ప్రణాళిక, ఆర్థిక సామాజిక అభివృద్ధి ప్రణాళికలు; భూమి సక్రమ వినియోగం; భవన నిర్మాణంపై నియంత్రణ; మురికి వాడల నిర్మూలన, అభివృద్ధి; పట్టణ అడవులు, పర్యావరణ పరిరక్షణ; రహదారులు, వంతెనలు; ప్రజారోగ్యం, మురుగు నీటి పారుదల, చెత్త నియంత్రణ; అగ్నిమాపక నిరోధం; పరిశ్రమలు, గృహాలకు నీటి సరఫరా; బలహీన వర్గాల, వికలాంగుల సంక్షేమం; వీధి దీపాలు, బస్‌స్టాండ్‌ల నిర్వహణ; మాంసపు కబేళాలపై నియంత్రణ; నగర దారిద్ర్య నిర్మూలన పథకాలు; విద్యా సాంస్కృతిక అభివృద్ధికి చర్యలు; జంతువుల సంరక్షణ; ఆట స్థలాలు, ఉద్యానవనాల నిర్వహణ; శ్మశాన వాటికల నిర్వహణ; జనన మరణాల నమోదు

43. ఆక్ట్రయిడ్ పన్ను ఎవరు విధిస్తారు?

**జ:మున్సిపల్ కార్పొరేషన్**

44. జిల్లా ప్రణాళిక కమిటీలో సభ్యుల సంఖ్య ఎంత?

**జ:30 మంది (24 మంది గ్రామీణ స్థానిక ప్రభుత్వాల నుంచి, 6 మంది పట్టణ స్థానిక ప్రభుత్వాల నుంచి)**

45. అధికరణం 243 (ZE) ప్రకారం ఏర్పాటు చేసే మెట్రో పాలిటన్ ప్రణాళిక కమిటీ అధ్యక్షుడిగా ఎవరు కొనసాగుతారు?

**జ:నగర మేయర్**

46. దేశంలో మెట్రో పాలిటన్ నగరాల్లో పది పెద్దవి?

**జ:**

| **ప్రాంతం** | **రాష్ట్రం** | **జనాభా** |
|---|---|---|
| ముంబై | మహారాష్ట్ర | 2,19,00,967 |
| ఢిల్లీ | ఢిల్లీ | 1,89,16,890 |
| కోల్‌కతా | పశ్చిమ బెంగాల్ | 1,56,44,040 |
| చెన్నై | తమిళనాడు | 74,13,779 |
| బెంగళూరు | కర్ణాటక | 65,62,408 |
| హైదరాబాద్ | ఆంధ్రప్రదేశ్ | 63,83,850 |
| పుణే | మహారాష్ట్ర | 55,18,688 |
| అహ్మదాబాద్ | గుజరాత్ | 54,13,622 |
| కాన్పూర్ | ఉత్తరప్రదేశ్ | 36,27,313 |
| సూరత్ | గుజరాత్ | 32,44,328 |

47. దేశంలో కంటోన్మెంట్ బోర్డులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

**జ:1924లో, కంటోన్మెంట్ చట్టం ద్వారా**

48. ప్రస్తుతం దేశంలో కంటోన్మెంట్ బోర్డుల సంఖ్య ఎంత? **జ: 62**

49. రాష్ట్రంలో ఉన్న ఏకైక కంటోన్మెంట్ బోర్డు?

**జ:బొల్లారం (సికింద్రాబాద్)**

50. కంటోన్మెంట్ బోర్డులు ఎవరి నియంత్రణలో పనిచేస్తాయి?

**జ:రక్షణ శాఖ**

## 2008 గ్రూప్-2లో అడిగిన ప్రశ్నలు

1. వీటిలో ఒకటి 1992లో చేసిన 73వ రాజ్యాంగ సవరణ చట్టంలోనిది కాదు?

   1) గ్రామసభ

   2) రెండంచెల పద్ధతి

   3) రాష్ట్ర ఎన్నికల సంఘం

   4) మహిళా రిజర్వేషన్

**జ:** 2

2. రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌లో ఎన్ని విద్యుక్త అంశాలు(Subjects) ఉన్నాయి?

   1) 29 2) 18 3) 26 4) 28

**జ:** 1

3. రాజ్యాంగంలోని 12వ షెడ్యూల్‌లో ఎన్ని విద్యుక్త అంశాలు (Subjects) ఉన్నాయి?

   1) 20 2) 19 3) 16 4) 18

**జ:** 4

4. కింది వాటిలో 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులోకి వచ్చిన రాష్ట్రం?

   1) నాగాలాండ్ 2) ఒరిస్సా

   3) మేఘాలయ 4) మిజోరాం

**జ:**2

SAKSHI